TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలని అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :120 | prajadivvs57@gmail. com | బుధవారం 11, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-



## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

## ఎఫ్‌డీఐపై కేంద్రం కీలక నిర్ణయం

నిబంధనల సవరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

చైనా పెట్టుబడులపై ఆంక్షల సడలింపు!

భూసరిహద్దు దేశాలకు ఊరట..

దివాలా చట్టాల్లోనూ మార్పులు



**న్యూఢిల్లీ:** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌తో భూసరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులపై గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న కఠిన నిబంధనలను కేంద్రం కొంతవరకు సడలించింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిబంధనల సవరణకు ఆమోద ముద్ర వేశారు. ఈ నిర్ణయంతో చైనా సహా పొరుగు దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు మార్గం సుగమం కానుంది.

2

## అవినీతి పాఠ్యాంశం తొలగించాం

- పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం
- సుప్రీం కోర్టుకు ఎన్సీఈఆర్టీ బహిరంగ క్షమాపణలు






# మూడేళ్లలో పంచాయతీలకు శాశ్వత భవనాలు!

### హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమీక్ష

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులు, మంత్రులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భేటీ అయిన డిప్యూటీ సీఎం.. హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీ) ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు త్వరలోనే ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ పూర్తిగా గిరిజన ఏజెన్సీల

మిగతా 2 లో



## నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!

తెలంగాణను మేటి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం! పర్యాటక అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం

2


## భూ సర్వేలో 'రోవర్ల' విప్లవం

### రెవెన్యూలో పారదర్శక పాలన!

ఒకే గొడుగు కిందకు రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

బడ్జెట్ సమీక్షలో మంత్రి పొంగులేటి వెల్లడి

2



# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం



### జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

### చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ జావెద్

- విపక్ష నేతను మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక

2

## దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు


- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే ఎస్మా ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ భేటీ

## ప్రభాకర్‌రావుకు 'సుప్రీం' ఊరట!



షరతులతో ముందస్తు బెయిల్

2



## పశ్చిమాసియాలో రణరంగం

బాలిస్టిక్ క్షిపణిని కూల్చిన సౌదీ

2


## కొత్త గవర్నర్‌కు ఘనస్వాగతం

2

- హైదరాబాద్ చేరుకున్న శివప్రతాప్ శుక్లా
- విమానాశ్రయంలో స్వాగతం పలికిన సీఎం, మంత్రులు

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనస్వాగతం లభించింది.





# యుద్ధంతో ధరల మోత


## గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన

## ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# ఇంధన ధరలు దిగివస్తాయి

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది.. ట్రంప్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్:** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# వ్యవసాయ రుణాల కింద మొత్తం రూ.31,34,807

## లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి



**న్యూఢిల్లీ:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# బెంగాల్‌లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, సజావుగా మరియు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే కేంద్ర ఎన్నికల సంఘం ప్రథమ ప్రాధాన్యమని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్కరి పేరును తొల గించలేదని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ఉన్నతాధికారులతో రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాల అనంతరం మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే విధులు నిర్వహించాల్సి ఉంటుందని సీఈసీ తేల్చి చెప్పారు. విధి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేదా పక్షపాత ధోరణిని సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు ఎలాంటి భయం లేదా ఒత్తిళ్లకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 80,000 పోలింగ్ స్టేషన్లలో పారదర్శకతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఇందులో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని, అవకతవకలను నిరోధించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను అమలు చేస్తామని వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా, పూర్తి పారదర్శకంగా జరిగిందని ఆయన వివరించారు. ఒకవైపు సమీక్షా సమావేశాలు జరుగుతుండగానే, సీఈసీ పర్యటనకు నిరసనల సెగ తగిలింది. మంగళవారం ఉదయం ఆయన దక్షిణేశ్వర్



కాళి ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన సమయంలో కొందరు నిరసనకారులు నల్లజెండాలతో 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఓటర్ల తుది జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు తొలగించారని ఆరోపిస్తూ ఆదివారం రాత్రి విమానాశ్రయం వద్ద కూడా నిరసనలు వ్యక్తమయ్యాయి. అయితే, హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ లక్ష్యమని, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చి శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

## రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

**న్యూఢిల్లీ:** దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్ల నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రిఫైనరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇంతకుముందు 55




రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్పీజీ భాగస్వామ్యాల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిస్తున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటినంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

# గ్యాస్ సిలిండర్లకు కొరత

- హోటల్ పరిశ్రమకు గ్యాస్ అలభ్యత
- ఇప్పటికే మూతపడ్డ 20శాతం హోటళ్లు
- గ్యాస్ దొరకకపోతే మూసివేత తప్పదన్న యాజమాన్యాలు

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఎల్పీజీ కొరత ఏర్పడింది. గ్యాస్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర పెరిగింది. డొమెస్టిక్ సిలిండర్లపై 60 రూపాయలు.. కమర్షియల్ సిలిండర్లపై 115 రూపాయలు పెరిగింది. అంతేకాదు.. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా నిలిచిపోయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవటంతో బెంగళూరు, చెన్నై, ముంబైలలోని హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నగరాల్లోని దాదాపు 20 శాతం హోటళ్లు మూతపడ్డాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. 'ది బెంగళూరు హోటల్స్ అసోసియేషన్' ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'గ్యాస్ సరఫరా నిలిచిపోవటంతో.. హోటల్స్ మూతపడనున్నాయి. భోజనం కోసం హోటళ్లపై ఆధారపడిన సాధారణ ప్రజలు, విద్యార్థులు, మెడికల్ ప్రొఫెషనల్స్ ఇబ్బందులు పడకతప్పదు. గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు మా హోటల్ ఇండస్ట్రీ ఇబ్బందులు పడక తప్పదు. ఈ విషయంలో కేంద్రం త్వరగా సరైన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది. చెన్నై హోటల్స్ అసోసియేషన్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ సిలిండర్ల సప్లైని పూర్తిగా ఆపేశారు. స్టాక్ లేదని అంటున్నారు. దీని ఫలితంగా చాలా హోటళ్లు బలవంతంగా మూసేయాల్సి వస్తోంది' అని పేర్కొంది. 'ది నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పందించింది. ఈ మేరకు సోమవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'రెస్టారెంట్ ఇండస్ట్రీకి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ఎటువంటి నిషేధం లేదని ప్రభుత్వం



స్పష్టం చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సప్లయర్లు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారు. ఇది రెస్టారెంట్ ఇండస్ట్రీపై, ఆహార సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది' అని రాసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది

## సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు




**ముస్తాబాద్/ మార్చి 10 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ లో మొట్టమొదటి భారత తొలి మహిళ అధ్యాపకురాలు బడుగు బలహీన వర్గాల మహిళల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయులు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను బీసీ స్టడీ సర్కిల్లో జెల్ల వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర జ్ఞానాన్ని అందించిన ఆనాటి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సమాజంలో ఉన్న ప్రజలందరూ తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో అవమానాలు ఎదుర్కొని మొట్టమొదటి ఉపాధ్యాయ వృత్తిని మహిళలకు అంకితం చేసిన సావిత్రిబాయి పూలే వారి ఆశయ సాధనలో మనమందరం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు

## నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి

**ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి**

**రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల, మార్చి -10 ప్రజా దివాస్**
ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షులుగా బొప్ప నర్సయ్య ఎన్నిక



**ముస్తాబాద్/ మార్చి 10 ప్రజా దివాస్**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప నరసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా తోట ధర్మేందర్ ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్ మెంగని శ్రీనివాస్ కోశాధికారిగా ఆది లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ఇట్టి సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు మెంగని రాజు అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్ రాష్ట్ర నాయకులు శీలం స్వామి జిలేల్లా మల్లేశం మాజీ ఎంపీటీసీ బొప్ప శ్రీధర్ చెక్కపల్లి రాజు బండి ఎల్లం కొండాపూర్ శ్రీనివాస్ బండి రాములు మొట్టయిపల్లి గ్రామ సర్పంచ్ మెంగని శ్రీనివాస్ శీలం సుధాకర్ వరాల లక్ష్మీనారాయణ బొప్ప శంకర్ వరుస సత్యం దబ్బేడా రాములు వరి లక్ష్మణ బొప్ప విష్ణు తదితరులు పాల్గొన్నారు

# రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం

**వేములవాడ/ మార్చి 10 ప్రజా దివాస్** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాభివృద్ధికి కృషి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. 3వ వార్డులో రైతులు, మున్సిపల్ పాలకవర్గం ఆత్మీయ కలయికవేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో మంగళవారం శ్రీరాజరాజేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు స్థానిక కౌన్సిలర్లను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. రైతు మిత్ర సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి తమ పాలకవర్గం అన్నివేళలా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పట్టణంలోని విద్యుత్ మరియు నీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో, ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ వేములవాడ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి తమ మద్దతును తెలిపారు.



# రైతు లేనిదే రాజ్యం లేదు,జై జవాన్ జై కిసాన్ అంటూ రైతులు రోడ్డెక్కారు

**- సిరిసిల్ల మానేరు వంతెన పై రైతులు ధర్నా నిర్వహించారు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 10 ప్రజా దివాస్** కాళేశ్వరం 11/6 ప్యాకేజీ పనులు ఆగిపోవడంతో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని బిజెపి ఆధ్వర్యంలో రైతులు సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారి మానేరు వంతెన పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రైతులు మాట్లాడుతూ..కాళేశ్వరం 11/6 ప్యాకేజీ పనులకు సంబంధించి డబ్బులు విడుదలైన కూడా అధికారులు నాయకులు జాప్యం చేయడంతో 15 గ్రామాలకు కలిపి దాదాపు 9500 ఎకరాలకు నీటి విడుదల లేక పంటలు ఎండిపోతున్నాయని, ఇక్కడున్న శాసనసభ్యుడు కేటీఆర్ రంగనాయక సాగర్ నుండి సిద్దిపేటకు నీళ్లు తీసుకుపోయాడు కానీ ఇక్కడే ఉన్న రైతులను పట్టించుకోవడంలేదని, రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం ఏర్పడి ఇప్పటివరకు ఇక్కడి గ్రామాల రైతులకు ఎందుకు న్యాయం చేయడం లేదని, గత నెల రోజుల నుండి రైతులు దీక్ష చేస్తున్న కూడా ఒక నాయకుడు కూడా పట్టించుకోవడంలేదని కనీసం ఆర్డీఓ స్థాయి అధికారి గాని ఒక ఎమ్మెల్యే గాని ఎవరు కూడా రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని కలెక్టర్ హామీ ఇచ్చేవరకు దీక్ష వివరించమని తెలిపారు. రైతులు మాట్లాడుతూ..పక్కనే మిడ్ మానేరు పెట్టుకొని ఇక్కడ రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఎక్కడికో అధికారులు నీళ్లను మళ్ళిస్తున్నారని మా పంటలు ఎండిపోయి మేము, కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఉందని గతంలోని కేటీఆర్ ఆరు నెలల్లో మా సమస్యలు పరిష్కరిస్తా అన్నాడని ఇప్పటివరకు ఎవరు దిక్కులేదని కలెక్టర్ పట్టించుకోని మా సమస్యలు తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ధర్నా విరమించకపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. మానరు వంతెనపై కొద్దిసేపు వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడం తో పోలీసులకు రైతులకు మధ్య కొద్దిపాటి ఉద్రిక్త పరిస్థితి వాతావరణం నెలకొంది



# పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పశువులకు టీకాల పంపిణీ**

**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పనుల పరిశీలన**

**చందుర్తి, మార్చి - 10 ప్రజా దివస్** పశువుల సంరక్షణకు పెంపక ందాంంలు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆద్వర్య ంలో పాల కేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాల కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఎన్ని పాడి పశువులు ఉన్నాయి? ఎన్ని లీటర్ల పాలు వస్తాయి? ఎక్కడ విక్రయిస్తారు అనే వివరాలను పాల కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రోగాల బారిన పడిన పాడి పశువులు పాలు తక్కువ ఇస్తాయని వివరించారు. పాలు, పాల ఎగుమతుల పై ఆ ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. ఆ రోగాల బారి నుంచి తమ జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, జిల్లాలో 97 వేల జీవాలు ఉన్నాయని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలిలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో జిల్లాలోని అన్ని గ్రామాలు, రెండు మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. గృహ నిర్మాణ




శాఖ ఆద్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి .. గృహ ప్రవేశానికి సిద్దం చేయాలని ఆదేశించారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణ పనులు వేగంగా పనులు చేపట్టి.. జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధికారి ఆద్వర్యంలో యువతకు 5కే రన్, ఉపాధి కల్పన శాఖ ఆద్వర్యంలో జాబు మేళాలు చేపడుతారని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, విద్యాశాఖ, అటవీ శాఖ, డీఆర్డీఓ వివిధ శాఖల ఆద్వర్యంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న పనుల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గాలికుంటు వ్యాధి బారిన పడిన జీవాల శరీర ఉష్ణోగ్రత 104 ఫీ - 1060 ఫీ పెరిగి పశువులు నీరసించి పోతాయని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, వాటి నోరు అలాగే గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, 24 గంటల్లో చితికిపోయి పొక్కులు, పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత నీరు తీసుకోక నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. పశువుల పాకలను శుభ్రంగా ఉండాలని సూచించారు. టీకాలు వేసి గుర్తింపు కొరకు చెవి పోగు వేయించి ఆ వివరాలు భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దూది మనీషా, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ రాధ, పశు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం వేళ పలు కార్యక్రమాలు చేపట్టిన టీడీఎఫ్

-సిరిసిల్ల అప్పారెల్ పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళలకు స్వయం ఉపాధి దిశగా టీడీఎఫ్ వనిత చేయుత కార్యక్రమాలు
- సిరిసిల్లలో మహిళలకు శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు
- మహిళలు స్వావలంబన దిశగా ముందుకు రావాలి: కలెక్టర్ గరిమ అగర్వాల్
- టీడీఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ యంత్రాలు, సర్టిఫికెట్లు పంపిణీ
- సిరిసిల్లలో చేనేత, కళారంగ మహిళలకు సత్కారం



**ముస్తాబాద్ / మార్చ్ 10 ప్రజా దివాస్** సిరిసిల్ల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) వనిత చేయుత ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలోని అప్పారెల్ పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ గీత, సిరిసిల్ల అప్పారెల్ పార్క్ ఏడి సంతోష్, టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి, టీడీఎఫ్ వనిత చేత అధ్యక్షురాలు టి. వాణి, టీడీఎఫ్ జనరల్ సెక్రటరీ వినీల్, టెక్సపోర్ట్ కంపెనీ రీజినల్ హెచ్‌ఆర్ సాగర్, లోకల్ హెచ్‌ఆర్ మధుకర్, సమర్థ ట్రైనర్ సునీత తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

డీఆర్‌డీఏ సహకారంతో ముస్తాబాద్ మండలంలోని తొమ్మిది గ్రామాల నుంచి ఎంపిక చేసిన మహిళలకు పంచువేట్ టెక్స్టైల్ పార్క్‌లో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల అప్పారెల్ పార్క్‌లోని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిక్షణ కేంద్రంలో మహిళలకు ట్రైనింగ్ ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, ప్రభుత్వం,ఇతర సంస్థలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత కాలంలో ఖర్చులు పెరిగిన నేపథ్యంలో కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం మహిళలు కూడా ఉద్యోగాలు లేదా వ్యాపార రంగంలో ముందుకు రావాలని ఆమె పేర్కొన్నారు.సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.25 సంవత్సరాలుగా టీడీఎఫ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా వనిత చేయుత ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలో మహిళలు ఎక్కువగా బీడీ పరిశ్రమ, వ్యవసాయ రంగంపై ఆధారపడుతున్నారని, బీడీ చుట్టడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో గత మూడు సంవత్సరాలుగా ముస్తాబాద్ మండలంలో కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి ఉచిత కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే అప్పారెల్ పార్క్‌లోని కంపెనీల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు.పంచువేట్ కంపెనీలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై కంపెనీ హెచ్‌ఆర్ మధుకర్,సీనియర్ విపి హెచ్‌ఆర్ సాగర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఆసక్తి ఉన్న మహిళలకు కంపెనీ ద్వారా శిక్షణ అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను టీడీఎఫ్ సత్కరించింది. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన చేనేత కార్మికురాలు రేఖను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఆమె మూడు నెలల పాటు కష్టపడి తయారు చేసిన "నారీ శక్తి" చేనేత చీర అందరినీ ఆకట్టుకుంది. అలాగే బాటిక్ కళాకారిణి యాసాల మమతను కూడా కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. ఆమె యువతకు బాటిక్ ఆర్ట్‌పై శిక్షణ ఇచ్చి ఈ కళను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు



# ఇల్లంతకుంటలో బోల్తా కొట్టిన ఇసుక ట్రాక్టర్...



**ఇల్లంతకుంట మండలం / మార్చి 10 ప్రజా దివాస్**
ఇల్లంతకుంట మండలంలో మంగళవారం ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. కంది కట్కూర్ శివారులో ఇసుకతో వెళ్తున్న ఒక ట్రాక్టర్ అతివేగం కారణంగా అదుపు తప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో ఉన్న పలువురికి గాయాలైనట్లు సమాచారం అందుతోంది?. ప్రమాదాన్ని గమనించిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది...అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. నివాస ప్రాంతాలు, మలుపుల వద్ద కూడా ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో వెళ్తున్నాయని, దీనివల్ల సాధారణ పాదచారులు, ఇతర వాహనదారులు ప్రాణభయంతో వణికిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తూ అతివేగంతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వేములవాడ: ఘనంగా 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు: మహిళా శక్తి సమాజ ప్రగతికి మూలాధారం

**సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు:**
**మహిళా లోకానికి ఆదర్శం 'క్రాంతిజ్యోతి'**
**మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి: బీసీ సాధికారిత సంఘం డిమాండ్**
**వేములవాడలో మహిళా దినోత్సవ సంబరాలు: కేక్ కటింగ్, సన్మానాలతో సందడి చేసిన బీసీ సంఘం నేతలు**
**ప్రభుత్వ బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయాలి: రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్**



**వేములవాడ మార్చి 10 ప్రజా దివాస్** 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, మహిళలకు చీరల పంపిణీ మరియు ఘన సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఇదే వేదికపై భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. మహిళా శక్తి లేనిదే సమాజ ప్రగతి సాధ్యం కాదని పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలతో పాటు క్రీడల్లోనూ మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న విధంగా మహిళలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును త్వరగా అమలులోకి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మహిళలకు నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు అందించినప్పుడే వారు దేశం గర్వపడే స్థాయికి చేరుకుంటారని వివరించారు. సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి మహిళా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మారం కుమార్, బీసీ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, మెరుగు జల, బూలక్ష్మి, కల్యాణి, జ్యోతి, శ్రీనిధి, చింతల కోటి రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, కొణతాల తిరుపతి, తూమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: యూత్ కాంగ్రెస్ నేత న్యాత నవీన్

**చందుర్తి మండలంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ**
**ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: న్యాత నవీన్**
**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: వేములవాడ యూత్ కాంగ్రెస్**
**పాఠశాలల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: విద్యార్థులకు నవీన్ భరోసా**









**చందుర్తి మండలం/ మార్చి 10 ప్రజా దివాస్** మార్చి 14 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ పిలుపునిచ్చారు. మంగళవారం చందుర్తి మండలంలోని చందుర్తి, మల్యాల సహా పలు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, ఆరు రకాల విద్యా సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను ముద్దాడాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ప్రోత్సహించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంపై స్పందిస్తూ.. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపటి రామస్వామి, జిల్లా నాయకుడు గొట్టే ప్రభాకర్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం, బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల పరిసరం పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం, శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు క్రాంతి, పల్లపు ఇసాక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రసాద్, వెంకటేష్, చంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యాక్సినేషన్ పై అవగాహన సదస్సు..

**వేములవాడ /మార్చి 10 ప్రజా దివాస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ రజక సంఘం వద్ద హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ.. మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.14 ఏళ్ల వయస్సు గల బాలికలు (అనగా 26-02-2011 నుండి 25-02-2012 మధ్య జన్మించిన వారు) ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్-మమత, శ్రీనివాస్, రజక సంఘం మాజీ రాష్ట్ర కన్వీనర్ మైలారం రాము, రజక సంఘం అధ్యక్షులు చొప్పదండి బాలయ్య, దేవయ్య పాల్గొన్నారు. వీరితో పాటు రజక సంఘం సభ్యులు, స్థానిక మహిళలు, మెడికల్ మరియు మున్సిపల్ సిబ్బంది ఈ అవగాహన సదస్సులో భాగస్వాములయ్యారు.

